విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల మంగళవారం 26 నవంబర్ 2024 పేజీలు :5 వెల : 2.00


## ప్రీ లాంచ్, బై బ్యాక్ రియల్ మోసాలపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్




కొంతమంది రియల్? ఎస్టేట్?వ్యాపారుల మోసాలను సీఎం రేవంత్? రెడ్డి సీరియస్?గా తీసుకున్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రెరాకు అప్పిలేట్? ట్రిబ్యునల్? ను నియమించారు. అదే సమయంలో 40 పోస్టులను కూడా ట్రిబ్యునల్?కు మంజూరు చేశారు. ఇప్పుడు మోసపోతున్న బాధితులకు తిరిగి ఆయా కంపెనీల నుంచే ఎలా రికవరీ ఇప్పించేలానే దానిపై లీగల్? ఓపినియన్? తీసుకుంటున్నట్లు తెలిసింది. ఇలాంటి మోసాలు జరగకుండా ఇంకా కఠిన చర్యలు ఏం తీసుకుంటే బాగుంటుందనే దానిపైనా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. రెరా చట్టం ప్రకారం.. కొనుగోలుదారులు, పెట్టుబడిదారుల డబ్బులో కనీసం 70 శాతాన్ని ప్రత్యేక అకౌంట్‌లో పెట్టాలి. నిర్మాణం, భూమి సంబంధిత ఖర్చులకు మాత్రమే ఈ డబ్బును బిల్డర్లకు కేటాయిస్తారు. సేల్ అగ్రిమెంట్‌పై సంతకం చేసే ముందు.. డెవలపర్లు, బిల్డర్లు ఆస్తి ఖర్చులో 10% కంటే ఎక్కువ మొత్తాన్ని అడ్వాన్స్ పేమెంట్‌గా అడిగే అవకాశం లేదు. ఇక బిల్డర్లు తాము చేపట్టే అన్ని ప్రాజెక్ట్‌లకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లను సమర్పించాలి. కొనుగోలుదారుల అనుమతి లేకుండా బిల్డర్లు ప్లాన్లలో ఎలాంటి మార్పులు కూడా చేయరాదు. కానీ ఇవ్వన్నీ ఏమి పట్టించుకోని రియల్? ఎస్టేట్? కంపెనీలు నచ్చిన పద్ధతిలో డబ్బులు వసూలు చేస్తూ చివరికి బోర్డును తిప్పేస్తున్నాయి. ఆ సొమ్ముతో వాటి యాజమానులు విదేశాలకు ఉడాయిస్తున్నారు.మ ధ్య తరగతి ప్రజల సొంతింటి కలను ఆసరా చేసుకొని కొన్ని రియల్? ఎస్టేట్? సంస్థలు ప్రీ లాంచ్?లు, బై బ్యాక్?ల పేరిట ఊరించి నిండా ముంచుతున్నాయి. అరచేతిలో వైకుంఠం చూపిస్తూ..అందినకాడికి కొల్లగొడ్తున్నాయి. తమవి పెద్ద కంపెనీలంటూ సినిమా స్టార్లతో, సెలబ్రిటీలతో భారీగా ప్రచారం చేసి.. చేతికి డబ్బులు అందగానే బోర్డులు తిప్పేస్తున్నాయి. హైదరాబాద్? సహా రాష్ట్రంలో ఇలాంటి మోసాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. సాహితీ ఇన్‌ఫ్రా, భారతీ బిల్డర్స్, ఆర్?జే గ్రూప్ మొదలు.. తాజాగా సువర్ణ భూమి ఇన్?ఫ్రా డెవలపర్స్? వరకు ఈ లిస్ట్?లో చేరాయి. క్యూలో ఇంకొన్ని కంపెనీలు ఉన్నాయి. ఏండ్ల తరబడి తమ నడుమనే ఉంటూ నమ్మించి, డబ్బులు కట్టించుకొని.. ఉన్నట్టుండి బిచాణా ఎత్తేస్తుండటంతో బాధితులంతా లబోదిబోమంటున్నారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ.. కేసులు పెడుతూ అలసిపోతున్నారు.

## ట్రాఫిక్ ఉల్లంఘనలు 5,431 మందికి లీగల్ నోటీసులు




ట్రాఫిక్ రూల్స్‌ను పదేపదే ఉల్లంఘిస్తున్న వారిపై, పెండింగ్ ట్రాఫిక్ చలాన్స్‌పై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో పది కంటే ఎక్కువ చలాన్స్ పెండింగ్‌లో ఉన్న వెహికల్స్ యజమానులపై చార్జిషీట్ దాఖలు చేస్తున్నారు. ఇందుకోసం స్పెషల్ టీమ్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. వెహికల్ రిజిస్ట్రేషన్ నంబర్‌తో లింక్ అయిన ఫోన్ నంబర్‌కి మెసేజ్ పంపి, కేసు నమోదు సమాచారాన్ని అందిస్తున్నారు. కోర్టుకు హాజరు కావాల్సిన తేదీ, సమయం గురించి సమాచారం పంపిస్తున్నారు. దీనిపై స్పందించని వారికి లీగల్ నోటీసులు పంపిస్తున్నారు.అనంతరం కోర్టులో హాజరుపరిచి పెండింగ్ చలాన్‌ను వసూలు చేస్తున్నారు. ఈ ఏడాది కాలంగా 1,115 మందిపై ట్రాఫిక్ పోలీసులు చార్జిషీట్స్ దాఖలు చేసి, కోర్టులో హాజరుపరిచి, జరిమానాలు వసూలు చేశారు. టాప్ వాయిలేషన్స్‌కు సంబంధించి 71,782 వెహికల్స్ రోడ్లపై తిరుగుతున్నట్లు సిటీ ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. ఒక్కో వాహనంపై పదికి పైగా చలాన్స్ ఉన్నట్లు డేటా సేకరించారు. ఇందులో 5,431 మందికి లీగల్ నోటీసులు పంపారు.గతంలో మూడు చలాన్లకే చార్జిషీట్.ఈ చలాన్ పద్ధతి ప్రారంభయ్యాక మొదట్లో మూడు చలాన్స్ దాటిన వాహనదారులపై చార్జిషీట్ దాఖలు చేసి, కోర్టులో హాజరుపరిచేవారు. చలాన్స్ చెల్లించకుండా తప్పించుకుని తిరిగే వాహనదారులను స్పెషల్ డ్రైవ్‌లో పట్టుకునేవారు. గతంలో రెండుసార్లు చలాన్స్‌పై భారీ డిస్కౌంట్ ఆఫర్ ఇచ్చినా చాలా మంది వినియోగించుకోలేదు. ప్రస్తుతం 150 చలాన్స్ పెండింగ్‌లో ఉన్న వెహికల్స్ కూడా సిటీ రోడ్లపై తిరుగుతున్నాయి.ఈ క్రమంలో 10 చలాన్స్‌కు మించిన ఉన్న వాహనదారులను పోలీసులు గుర్తిస్తున్నారు. హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ అయిన వాహనాల నంబర్స్ ఆధారంగా ఆయా వెహికల్స్ యజమానులకు లీగల్ నోటీసులు పంపిస్తున్నారు. పదేపదే రూల్స్ బ్రేక్ చేసిన వాహనదారుల పూర్తి వివరాలను పోలీసులు కోర్టు రికార్డుల్లో నమోదు చేస్తున్నారు. డ్రంకెన్ డ్రైవ్ సహా ఇతర ట్రాఫిక్ వాయిలేషన్స్‌లో పట్టుబడిన వారి వెహికల్స్‌ను తాత్కాలికంగా జప్తు చేస్తున్నారు.ప్రజల్లో ఇంకా అవగాహన రావాలి.ట్రాఫిక్ రూల్స్‌పై ప్రజల్లో ఇంకా అవగాహన రావాలి. చాలా మంది ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా ప్రమాదాలకు కారణమవుతున్నారు. సిగ్నల్ జంపింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, డేంజరస్ డ్రైవింగ్‌తో ప్రాణనష్టం జరుగుతున్నది. ఇలాంటి వారిని గుర్తిస్తున్నాం. పదేపదే రూల్స్ బ్రేక్ చేస్తున్న వారిని టాప్ వాయిలేటర్స్ లిస్ట్‌లో చేర్చుతున్నాం ట్రాఫిక్ పోలీసులు అన్నారు.

## తెలంగాణను వణికిస్తోన్న చలి పులి
# డేంజర్ లో ఈ జిల్లాలు




తెలంగాణ, హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో చలి పంజా విసురుతోంది. ప్రధానంగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం ఎక్కువగా ఉందన్నారు.కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాత్రి సిర్పూర్‌లో 9.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.ఈ జిల్లాలో కెరమెరి, వాంకిడి, ధనోరా, తిర్యాణి, ఆసిఫాబాద్ మండలాల్లో చలితీవ్రత ఎక్కువగా ఉంది. ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్, నేరడిగొండ, భీంపూర్, బోథ్, బేల, ఆదిలాబాద్ గ్రామీణం, మావల మండలాలు వణికిపోతున్నాయి. మధ్య తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా కూడా గజగజమంటోంది. కోహీర్‌లో అత్యల్పంగా 9.9 డిగ్రీలు నమోదైంది.గుమ్మడిదల, కంగ్టి, న్యాల్‌కల్, ఆందోలు, పుల్కల్, జహీరాబాద్, మునిపల్లి మండలాల్లో తీవ్రత ఎక్కువగా ఉంది. మహబూబ్‌నగర్, రామగుండంలలో సాధారణం కన్నా 2.7 డిగ్రీలు, హనుమకొండలో 2.6 డిగ్రీలు, హైదరాబాద్‌లో 1.2 డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గింది.ఏటా డిసెంబరులో ఉష్ణోగ్రతలు అత్యంత తక్కువ స్థాయికి పడిపోతాయి. ఈ ఏడాది కొన్ని జిల్లాల్లో నవంబరులోనే ఆ పరిస్థితి నెలకొంది. గత పదేళ్లతో పోల్చితే ఈ నెల 23వ తేదీ రాత్రి నాలుగు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిజామాబాద్‌లో 12 డిగ్రీలు, హనుమకొండలో 12.9, మహబూబ్‌నగర్‌లో 13.4, నల్గొండలో 13.6 డిగ్రీల చొప్పున కనిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

## బోనస్ అక్రమాలకు ఐరిస్ తో చెక్




వరిలో 33 రకాల సన్నాలకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్? రూ.500లు ప్రకటించిన నేపథ్యంలో బోగస్?ను నియంత్రించేందుకు ఐరిస్ విధానాన్ని ప్రవేశపెట్టింది.భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో కిన్నెరసాని, తాలిపేరు, మూకమామిడి, ధాన్యం అమ్మినప్పుడు అసలైన రైతేనా అని ఐరిస్? ద్వారా చెక్? చేస్తారు. సిస్టంలో నమోదు చేసిన దాని ప్రకారం ఐరిస్? చేసిన వెంటనే సిస్టంలోని వివరాలు ఓపెన్? అవుతాయి. ఇలా నగదు నేరుగా రైతుల ఖాతాలో చేరిపోతుంది. గతంలో రైతుల ఆధార్? నంబర్, బ్యాంకు అకౌంట్?ను నమోదు చేస్తే సెల్? ఫోన్?కు ఓటీపీ వచ్చేది. రైతుల పేరిట వ్యాపారులు, దళారులు ఇతర ప్రాంతాల నుంచి ధాన్యాన్ని విక్రయించే వారు. కానీ ఇప్పుడు ఈ అక్రమానికి చెక్? పడింది. రైతుకే నేరుగా మద్దతు ధర, బోనస్? రెండు రోజుల్లో చెల్లించేలా చర్యలు చేపట్టారు. ధాన్యం అమ్మాక రైతులకు రూ.3లక్షలకు మించి డబ్బులు చెల్లించాల్సి వస్తే స్థానిక వ్యవసాయాధికారి సర్టిఫై చేసి, ఆ రైతు పండించినట్లుగా సర్టిఫికెట్? ఇస్తారు. అప్పుడు వారు డబ్బులు డ్రా చేసుకునే వీలుంటుంది. జిల్లాలో 160 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 2.74లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నారు.కౌలు, పోడు భూముల్లో సాగు చేసే రైతులకు ఐరిస్ విధానం వల్ల ఇబ్బందులు తలెత్తనున్నాయి. వారు కొనుగోలు కేంద్రాలకు వెళ్లి అమ్ముకోవాలంటే కష్టతరం అవుతుంది. అయితే కౌలు రైతులకు ఇబ్బందులు రాకుండా ఆఫీసర్లు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. స్థానిక ఏఈవోలను కలిసి ఎవరి నుంచి పొలం కౌలు తీసుకున్నారో వివరాలు తెలియజేయాలి. ఆ వివరాల ప్రకారం ఆన్?లైన్? ప్రొక్యూర్? మెంట్? మేనేజ్?మెంట్ సిస్టంలో నమోదు చేస్తారు. పోడు రైతుల వివరాలను కూడా ఇదే తరహాలో నమోదు చేస్తారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## కూతురి పెండ్లి, వ్యవసాయం కోసం అప్పులు తీర్చేదారి లేక భార్యాభర్త ఆత్మహత్య




కూతురు పెండ్లి, వ్యవసాయం కోసం చేసిన అప్పులు భార్యాభర్తల ప్రాణాలు తీశాయి. చేసిన అప్పులు తీర్చే మార్గం లేక.. వాటికి సంసారంలో గొడవలు తోడై.. ఆవేశంలో ఒకరితర్వాత ఒకరు పురుగు మందు తాగి సూసైడ్?చేసుకున్నారు. వికారాబాద్?జిల్లా యాలాల మండలం నాగసముందర్ గ్రామంలో ఆదివారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మాసుల యాదప్ప(42), జ్యోతి (38) వ్యవసాయ కూలీలు. వీరికి కూతురు, కొడుకు ఉన్నారు. రెండేండ్ల కిందట కూతురు పెండ్లి కోసం అప్పులు చేశారు.అంతకుముందు ఇల్లు కట్టడానికి కూడా కొంత అప్పు తీసుకువచ్చారు. కొంత వ్యవసాయ భూమి ఉండడంతో సాగు కోసం కూడా అప్పులు తీసుకున్నారు. అయితే, దిగుబడి సరిగా రాక, తెచ్చిన అప్పులు తీర్చే దారి లేక, అప్పులు ఇచ్చిన వాళ్లు అడుగుతుండడంతో మనోవేదనకు గురయ్యారు. దీనికి తోడు వారి సంసారంలో కూడా గొడవలు మొదలయ్యాయి. శనివారం రాత్రి భార్యాభర్తలిద్దరూ ఈ విషయమై గొడవపడ్డారు. ఆదివారం ఉదయం కూడా గొడవ జరగడంతో ఇంట్లో ఉన్న పురుగుల మందును భార్య జ్యోతి తాగింది. అయితే, నువ్వు లేకుండా నేను బతికి ఏం చేయాలి అంటూ భర్త యాదప్ప కూడా మిగిలిన పురుగుల మందు తాగాడు. గమనించిన గ్రామస్తులు వెంటనే తాండూరులోని జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అయితే, వారు అప్పటికే చనిపోయారని డాక్టర్లు నిర్ధారించారు. యాలాల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇందిరమ్మ కమిటీలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



**–ఇందిరమ్మ ఇండ్లకు ఇక లైన్ క్లియర్...**
**–హైకోర్టులో తెలంగాణ బిజెపి కి షాక్ ...**

**హుజూర్ నగర్ నవంబర్ 25 (మనవార్త)**
గూడు లేని నిరుపేదల కోసం తెలంగాణప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి లబ్ధిదారుల ఎంపిక కోసం నియమించిన ఇందిరమ్మ కమిటీలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. విధాన నిర్ణయం ప్రకారం ప్రయోజనకరమైన పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి విచక్షణాధికారం ఉంటుందని చెప్పింది. అలాంటి అంశాల్లో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని స్పష్టం చేసింది. ఇందిరమ్మ కమిటీలను సవాల్ చేస్తూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేందర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది.అయితే, ఏ ఉద్దేశం మేరకు పథకం ప్రారంభించారో.దానికి విరుద్ధంగా అమలు జరిగితే కోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్‌కు స్వేచ్ఛనిచ్చింది. ఇందిరమ్మ ఇంటి పథకం కింద తొలిదశలో 4,50,000 గృహాలను నిర్మించాలని, లబ్ధిదారులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని సంకల్పించింది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు స్థాయిలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటుచేస్తూ గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి 2024, అక్టోబర్ 11న జీవో 33 జారీచేశారు. స్థానికులతో ఈ కమిటీలను కలెక్టర్ ఎంపిక చేస్తారు. పంచాయతీల్లో సర్పంచ్ లేదా ప్రత్యేక అధికారి కమిటీ చైర్మన్‌గా ఇద్దరు స్వయం సహాయక సంఘాల మహిళలు, మరో ముగ్గురు (ఒక బీసీ, ఒక ఎస్సీ లేదా ఎస్టీ తప్పనిసరి) సభ్యులుగా ఉంటారు. మున్సిపల్ వార్డుల్లో కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఈ జీవోను సవాల్ చేస్తూ ఏలేటితోపాటు మరొకరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టి తీర్పు ఇటీవల వెలువరించారు. ప్రభుత్వం తరపున ఏఏజీ తేరా రజనీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ. 'రాష్ట్రంలో ఇళ్లు లేని వారి కోసం ఇందిరమ్మ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కమిటీలున్నా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ చేస్తారు. ఆవాస్ ప్లస్ 2024 యాప్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించాకే ఎంపిక జరుగుతుంది. అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా పథకం అమలు ప్రక్రియ సాగుతోంది. ఈ పిటిషన్లను కొట్టివేయాలి'అని చెప్పారు.

# గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్టు



**హుజూర్ నగర్ నవంబర్ 25 (మన వార్త)**
హుజూర్ నగర్ పట్టణంలోని కౌండిన్య గార్డెన్స్ నందు ప్రజా పరిపాలన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గౌడ గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్ భారీ నీటిపారుల శాఖ మాత్యులు శ్రీ నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి శిక్షణ పొందిన గౌడ గీత కార్మికులకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ సహకారంతో ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గాలి అనసూయ సూర్యాపేట ఎక్సైజ్ సూపరిడెంట్ లక్ష్మణ్ నాయక్ హుజూర్ నగర్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎరగని నాగన్న గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కేఎల్ఎం ప్రసాద్ హుజూర్ నగర్ గౌడ సొసైటీ ప్రెసిడెంట్ దాసు కృష్ణ గౌడ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జగన్మోహన్ రెడ్డి మరియు ఎస్సై దివ్య మేడం ఎక్సైజ్ కానిస్టేబుల్స్ మరియు సిబ్బంది బీసీ వెల్ఫేర్ సిబ్బంది తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని గౌడ గీత కార్మికులకు తాటి చెట్టు నుంచి ప్రమాదవశాత్తు పడిపోకుండా ఈ కాటమయ్య రక్షణ కవచం కిడ్స్ ఉపయోగపడతాయని ఈ కిడ్స్ ను ప్రతి ఒక్క గీత కార్మికులకు ఉత్త కుమార్ రెడ్డి సహకారంతో అందిస్తామని తెలియజేశారు.

# వ్యవసాయమార్కెట్ యార్డ్ వద్ద వ్యక్తిపై కుక్క దాడి




**–మున్సిపల్ అధికారుల నివారణ చర్యలు శూన్యం..**
**హుజూర్ నగర్ నవంబర్ 16 ( మనవార్త)**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల సమయంలో మార్కెట్ యార్డు వద్ద సీతారాంనగర్ కు చెందిన రిటైర్డ్ ఫైర్ కానిస్టేబుల్ గుండ్ల శాంతయ్యపై కుక్క దాడి చేసి గాయపరిచింది.మార్కెట్ యార్డ్ వైపు నుండి మిర్యాలగూడ రోడ్డుకు వస్తుండగా శాంతయ్యపై కుక్క ఒక్కసారిగా దాడిచేసి కరిచి గాయపర్చింది .హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో కుక్కల బెడద రోజు రోజుకూ ఎక్కువవుతోంది. వీధులలో గుంపులు గుంపులుగా తిరుగుతూ బజార్ లో వచ్చే పోయే బైకులపై కుక్కలు దాడి చేస్తున్నాయి పెద్దలైతే ఏదో ఒక విధంగా తప్పించుకొని వాటిని గద్దించి వెళ్తున్నారు అదే మార్కెట్ యార్డ్ పక్కన ప్రైమరీ స్కూలు ఉంది రోజు వందల మంది పిల్లలు ఆ బాట నుంచి రావడం పోవటం జరుగుతూ ఉంటుంది ఏ రోజు ఏం జరుగుతుందో అని సీతారాం నగర్ కాలనీ ప్రజలు భయపడుతున్నారు ఇప్పటికైనా మున్సిపాలిటి అధికారులు తగిన చర్యలు తీసుకొని కుక్కల బాధ నుండి ప్రజలను కాపాడా లని ప్రజలు కోరుచున్నారు

# వీధుల్లోకి రావాలంటే వణికిపోతున్న ప్రజలు

**నియంత్రణ చేయడంలో పూర్తిగా విఫలమైన మున్సిపల్ అధికారులు**
**–మొన్న శాంతయ్య నేడు అబ్దుల్ ఖయ్యుమ్...**
**హుజూర్ నగర్ నవంబర్ (మన వార్త)**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ లోని సీతారాం నగర్ పరిధిలో వీధికుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.వారం రోజుల్లో ఇది రెండో ఘటన.ఆదివారం రాత్రి 7.00గంటల సమయంలో సీతారాం నగర్ లోని మార్కెట్ యార్డ్ ఎదురు సందులో ఆప్కారీ జీలానీ సాబ్ ఇంటి వద్ద మహమ్మద్ అబ్దుల్ ఖయ్యుమ్ తన టూ వీలర్ వాహనంపై మిర్యాలగూడ రోడ్డు నుండి టీచర్స్ కాలనీ లోని తన ఇంటికి వెళుచుండగా వీధి కుక్క ఒక్కసారిగా దాడిచేసి గాయాలపాలై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నట్లు టీజేఏ ప్రెస్ క్లబ్ నందు తన ఆవేదన వ్యక్తం చేశారు.వీధి కుక్కల నియంత్రణలో అధికారులు అలసత్వాన్ని ప్రదర్శిన్నారు. కుక్కలు ఎగబడి కరుస్తున్నా మున్సిపాలిటీ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. పగలు,రాత్రి తేడా లేకుండా కుక్కలు దాడులు చేస్తుండటంతో కుక్కలు కనబడితే చాలు ప్రజలు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. హుజూర్ నగర్ మున్సిపల్ కేంద్రంలో ప్రతిరోజూ ఎక్కడో ఒక చోట ఎవరో ఒకరు వీధి కుక్కల బారిన పడి గాయపడిన సంఘటన జరుగుతూనే ఉన్నాయి.అయినా సంబంధిత అధికారులు పట్టించు కోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

# ప్రతి ఇంటికి ప్రజా పాలన పథకాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు



**–ప్రజా పాలన పథకాలపై ఇంటింటికి కళా జాత ప్రదర్శన...**
**హుజూర్ నగర్ నవంబర్ 25 (మనవార్త)**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గోపాల పురం, బూరుగడ్డ గ్రామాలలో ప్రతి ఇంటికి ప్రజా పాలన పథకాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ వేముల శ్రవణ్ అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలన పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల అధికారి ఆదేశాల ప్రకారం జిల్లా లోని ప్రతి గ్రామంలో కళా జాత ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన 6 గ్యారంటీలలో ఒకటైన ఉచిత బస్ పథకంలో భాగంగా ఫ్రీగా బస్ ప్రయాణం చేసే ప్రతి మహిళ కళ్ళలో ఆనందం కనబడుతుందని అన్నారు ప్రతి మహిళకు రూ. 500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ను అందించడం జరుగుతుందని అర్హులైన పేదలకు ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేయడం జరుగుతుందని రైతు భరోసా పేరుతో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరుగుతుందని వివరించారు గృహ జ్యోతి పథకంతో ప్రతి ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు స్కిల్ యూనివర్సిటితో రెసిడెన్షియల్ పాఠశాలలు అనుసంధానం చేసి నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు ప్రతి ఒక్కరు ఈ పథకాలు అందుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళా కారులు గంట భిక్షపతి, పల్లెల లక్ష్మణ్, కుందమల్ల నాగలక్ష్మి, ఒంటెపాక ప్రియంక,నెమ్మాది స్రవంతి, మేడి ప్రియదర్శిని,మేడి ఇందిర లతో పాటు ఆయా గ్రామాల కార్యదర్శులు గిరిజ,ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు



**హుజూర్ నగర్ నవంబర్ 25 (మనవార్త)**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో నవంబర్ 24 ఆదివారం నాడు రాత్రి కౌండిన్య ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు కెప్టెన్ ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 10 సంవత్సరాల టిఆర్ఎస్ (బిఆర్ఎస్) పార్టీ ప్రభుత్వంలో జరిగిన వైఫల్యాలను నిరంకుశ పాలనను అన్ని వర్గాల అన్ని రంగాల ప్రజలు నిరుద్యోగులు పడిన బాధలను వివరించి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలోనే జరిగిన అభివృద్ధి సంక్షేమ ఉద్యోగ ఉపాధి పథకాలను వివరంగా వివరిస్తూ ఇచ్చిన గ్యారంటీల లో ఫ్రీ బస్ 200 యూనిట్ల కరెంటు ఫ్రీ 500 రూపాయలకే ఎల్పిజి గ్యాస్ రైతుబంధు 50వేల ఉద్యోగాల భర్తీ రాష్ట్రంలో 26 నియోజకవర్గాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఒక్కొక్కటి 300 కోట్ల రూపాయలతో నిర్మించి విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రతి పేదవాడికి 10 లక్షలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే 90 శాతం పూర్తయిందని అర్హులైన ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి సొంతింటి కలను సాకారం చేస్తామని హుజూర్ నగర్ కోదాడకు కొత్త రైల్వే లైను తీసుకొని వస్తామని హైదరాబాద్ నుంచి విజయవాడ వరకు ఆరు వరసల రహదారిగా మార్చేందుకు కృషి చేస్తామని ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పునకు కట్టుబడి ఉండటంతో పాటు దానికి కమిషన్ కూడా ఏర్పాటు చేశామని తద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తామని మూసి ప్రక్షాళన చేసి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు మంచినీరు సాగునీరు అందిస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని రేషన్ కార్డుల ద్వారా జనవరి నుంచి సన్నబియ్యం సరఫరా చేస్తామని రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ధాన్యం సేకరణకు ప్రభుత్వం పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకుంటుందని దేశంలోనే వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని అన్నారు. అనంతరం గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు దివ్యాంగులకు ఎలక్ట్రిక్ త్రీ వీల్ వాహనాలు మహిళా సమాఖ్య సన్మాన సంఘాలకు 11 కోట్ల చెక్కులు మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.సంవత్సరం పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ బడావత్ సంతోష్ కు మాలల తరఫున వినతి పత్రం



తెలంగాణ రాష్ట్రంలో కురుబ లేదా కురుమ సీరియల్ నెంబర్ 67 కానీ వీరు బిసి–బి కులస్తులు కానీ ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో ఎస్సీలుగా చేయించుకుంటున్నారు. ఇది అన్యాయం కాబట్టి బిసి–బి లుగా నమోదు చేయాలని. మాలలు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వేలో ఉన్న నాగర్ కర్నూల్ జిల్లా ఉన్న కురుబ లేక కురుమ సీరియల్ నెంబర్ 67 బిసి–బిసామాజిక వర్గం కానీ మాదాసి కురువ మాదారి కురువ సీరియల్ నెంబర్ 030 కానీ ఎస్సీ అని నాగర్కర్నూల్ జిల్లాలో సర్వేలో కంప్యూటర్లో డాటా ఎంట్రీ చేసేటప్పుడు కురుబ లేదా కురుమ బిసిలకు–బిసి–బి లుగా నమోదు చేయగలరనిమనవి.ఇంతకుముందు2016సంవత్సరంలో అప్పటి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ టీ కే శ్రీదేవి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మాదాసి కురువలు మాదారి కురువలు లేరు అని సర్వేలో నిర్ధారించారు.ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కూన గోవర్ధన్ జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చింత సత్తి జిల్లా అధికార ప్రతినిధి సామా మహేష్ తాడూరు మండల అధ్యక్షులు నాయిని వెంకటయ్య తాడూరు మండలాధ్యక్షుడు పెరుమాండ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ గద్వాల విజయలక్ష్మిని కార్యాలయంలో కలిసిన మల్కాజిగిరి కార్పొరేటర్లు





**–ప్రోటోకాల్ ఉల్లంఘన, అధికారుల నిర్లక్ష్యం..**
**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 25 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : మల్కాజ్గిరి నియోజకవర్గంలో ప్రభుత్వ నిధులతో చేపట్టే ప్రతి అభివృద్ధి పని ప్రారంభోత్సవం, అధికారులు ప్రోటోకాల్ కు విరుద్ధంగా జరిపిస్తున్నారని, స్థానిక బి.ఆర్.ఎస్ కార్పొరేటర్లు కు తమ డివిజన్ లో ప్రాధాన్యత ఇవ్వకుండా, అధికార పార్టీ నాయకుడు చెప్తేనే పనులు జరుగుతున్నాయని, స్థానిక ఎమ్మెల్యేకు కూడా తెలియజేయకుండా పనులు మొదలుపెడుతున్నారు,అధికార పార్టీ నాయకుల కనుసన్నులలో అధికారులు బహుటంగానే రాజకీయ ఒత్తిడి ఉందని పబ్లిక్ గా ఒప్పుకుంటున్నారని, సదరు అధికారుల పై శాఖపరమైన, క్రమశిక్షణ చర్యలు తెలంగాణ మున్సిపాలిటీ ఆక్ట్ ప్రకారం సెక్షన్ 153,154,155, ప్రకారము శాఖపరమైన చర్యలు తీసుకోవాలని. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మి కు వినతి పత్రం అందజేశారు. ప్రోటోకాల్ ఉల్లంఘనకు సంబంధించిన ఆధారాలు పత్రికలలో వచ్చిన వార్తలను కూడా అందజేశారు. అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్, నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి ఉన్నారు.

# ఆకునూరులో ఘనంగా వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**సైదాపూర్ నవంబర్ 25 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
సైదాపూర్–మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో సోమవారం వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మడ్ల భాస్కర్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఠాగూర్ శాంత కుమార్ సింగ్ తో కలిసి వ్యాయామ ఉపాధ్యాయురాలు గిరుమల్ల నిర్మలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగ హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆటలను నేర్పించడం ద్వారా ఆరోగ్యంగా విద్యార్థులు ఉంటారని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో పాల్గొనాలని తద్వారా తమ ఆరోగ్య స్థితిగతులు మెరుగుపడతాయని అన్నారు. ఆటల ద్వారా శారీరక దృఢత్వం పాటు మానసిక దృఢత్వం కూడా పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఠాగూర్ శాంత కుమార్ సింగ్ ఉపాధ్యాయులు బైరి సుధాకర్ చిరంజీవి సుజాత వ్యాయమ ఉపాధ్యాయురాలు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి టెడ్ ఎడ్ టాక్ పోటీలు




**సైదాపూర్ నవంబర్ 25 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

సైదాపూర్-మండల కేంద్రంలోని వెనుక పల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి ఆంగ్లంపై టెడ్ ఎడ్ టాక్ పోటీలు నిర్వహించారు. మండలంలోని వెన్నంపల్లి నుండి ఇద్దరు విద్యార్థులు ఆకునూరు ఉన్నత పాఠశాల నుంచి ఒక్కరు ఆకునూరు కేజీబీవీ స్కూల్ నుండి ఒకరు సోమారం మోడల్ స్కూల్ నుండి ఒకరు మొత్తం ఐదుగురు విద్యార్థులు టెడ్ ఎడ్ టాక్ పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ శ్రీనివాసరెడ్డి టెడ్ ఎడ్ టాక్ క్యూరేటర్ కర్ణం హనుమంతరావు లు మాట్లాడుతూ ఈనెల 9న మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల కు పోటీలు నిర్వహించగా ఐదుగురు విద్యార్థులను ఎన్నిక చేసామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఆంగ్లంలో మాట్లాడేందుకు ఆంగ్లంపై పట్టు సాధించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి పారమిత స్కూల్ తో ఒప్పందం కుదుర్చుకొని ఈ కార్యక్రమాన్ని సోమవారం అన్ని మండల కేంద్రాలలో నిర్వహి%శీ%చారని అన్నారు. ఈనెల 29న జిల్లాస్థాయి ఎంపిక లిస్టును వెలువరుస్తామని అన్నారు. జిల్లా నుండి 40 మందిని ఎన్నిక చేసి రెండు రోజులపాటు పారమిత స్కూల్లో శిక్షణ ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి టెడ్ ఎడ్ టాక్ క్యూ రేటర్ హనుమంతరావు ఇఒచ్చార్జి ప్రధానోపాధ్యాయులు రఘురాములు ఆంగ్ల ఉపాధ్యాయులు వేముగంటి ప్రవీణ్ కుమార్, హన్మ%శీ%డ్ల భాస్కర్, రాజేశం జి సరిత డి సరిత తాటిపల్లి రజిని తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకంగా బీటీ రోడ్డు మరమ్మత్తు పనులు సిపిఐ



వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలోని కొంకన్ వాని పల్లి గ్రామం వరకు వీటి రోడ్డు మరమ్మతు పనులను నాసిరకంగా చేస్తున్నారని కొంకనివానిపల్లి సిపిఐ గ్రామ నాయకులు ఆరోపించారు. సోమవారం బీటీ రోడ్డు మరమ్మతు పనులు జరుగుతున్న స్థలంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ సిపిఐ గ్రామ నాయకులు ఆటో అంజి, మాజీ వార్డు సభ్యులు ఆంజనేయులు మరమ్మతు పనులను పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 9 లక్షల రూపాయలతో చేపట్టే ఈ మరమ్మతు పనులు కాంట్రాక్టర్ పూర్తిగా నాసిరకంగా చేస్తున్నారని ఆరోపించారు. మరమ్మతు చేసిన వెంటనే వాహనాలు వాటిపై తిరిగిన ఒక్క రోజుకే పూర్తిగా ధ్వంసం అయిందని ఆరోపించారు. కంకర రాళ్లు తేలిపోయాయని వెంటనే కాంట్రాక్టర్ పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మల్లి వెంకటేష్ రాములు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి సర్కార్ మహిళా రక్షణలో విఫలం



**నవంబర్ 25 మనవార్త ప్రతినిధి**

కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ కడ్తాల్ మండల మాజీ జెడ్పిటిసి దశరత్ నాయక్ మాట్లాడుతూ హైదరాబాద్ లో రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం పరిగి తండకు చెందిన శ్రావ్య అనే విద్యార్థిని ఎల్ ఎల్ బి మూడో సంవత్సరం చదువుతుందని పార్ట్ టైం జాబ్ లో భాగంగా హైదరాబాదులో నవీన్ అనే వ్యక్తి దగ్గర పని చేస్తుందని నవీన్ ఉండే ఇంట్లోనే ఉరి వేసి ఆత్మహత్య గా చిత్రీకరించి పోలీస్ లు రాష్ట్ర ప్రభుత్వము తప్పుదోవ పట్టించి మృతురాలి కుటుంబ సభ్యులకు అన్యాయం చెసే విధంగా ఈ ప్రభుత్వం జరిగిన సంఘటనను తప్పుదోవ పట్టించడం దుర్మార్గమని ఈ రేవంత్ ప్రభుత్వము లొ ధన, మాన ప్రాణాలకు రక్షణ కరువైందని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దసరత్ నాయక్ మండిపడ్డారు.తక్షణమే గిరిజన విద్యార్థి మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా కేసు ను దర్యాప్తి జరిపి మృతురాలికి న్యాయం చేయాలనీ అన్నారు.ఈ ఘటన వెనుక ఎంతా పెద్దా వ్యక్తులు ఉన్న కఠినంగా శిక్షించాలని, మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జై తెలంగాణ మాల మహానాడు



**గంభీరావుపేట నవంబర్ 25 మన వార్త ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను కొందరు దుండగులు కావాలనే ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు ఇలాంటి దుండగులను గుర్తించి కఠినంగా శిక్షిస్తే మరోమారు ఇలాంటి సంఘటనలు పునఃరావృతం కావని వారు అన్నారు దేశంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు అంబేద్కర్ విగ్రహాల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ఉపేంద్ర నల్ల రాజ్ కుమార్ మండల అధ్యక్షులు లక్కం బాబు తుమ్మల సాయికుమార్ పిట్ల రఘు జంగ రాకేష్ తోడేటి సుదర్శన్ గాదం శంకర్ దోసల శంకర్ నల్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



**హసన్ వర్తి నవంబర్ 25(మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**: హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలంలోని ఎం జె ఎఫ్ వర్కింగ్ జర్నలిస్టులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ కి వినతి పత్రం అందించారు ముఖ్యంగా గత రాష్ట్ర ప్రభుత్వము నుండి ఎలాంటి ఆదరణ లేనందున ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి ఎం జి ఎఫ్ కమిటీ కి ప్రభుత్వ స్థలంలో ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలని ఇప్పుడు రాబోవు ఇందిరమ్మ పథకం వర్తింప జేసే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ మండల అధ్యక్షుడు సందెల రాజు ప్రధాన కార్యదర్శి రామంచ మధుకర్, గౌరవ అధ్యక్షులు సింగారపు బాబు, రాజారపు బిక్షపతి, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, కోడేపాక శ్రీకాంత్, పోగుల రాజకుమార్, ఎర్ర కుమార్, జన్ను అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 25 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం చుంచుపల్లి మండలం బంజర హిల్స్ వద్ద బిటి రోడ్ శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ చేనేత మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి పలువురు అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## నవాబ్ పేట మరియు హన్వాడ పోలీస్ స్టేషన్ లా వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీడి జానకి ఐపీఎస్




**మహబూబ్ నగర్. నవంబర్ 25. (మన వార్త ప్రతినిధి) :**

వార్షిక తనిఖీలలో భాగంగా సోమవారం నాడు జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్,నవాబ్ పేట మరియు హన్వాడ పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది విధులు, స్టేషన్స్ రికార్డ్స్ లను తనిఖీలు చేసి పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాలను పరిశీలించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయని తెలుసుకొని సర్వీస్ కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మరియు ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్టికల్ వారిగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని, ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఫిర్యాదుదారులందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని సూచించారు. అధికారులు మరియు సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. తరచూ ప్రాపర్టీ, మానవ సంబంధ నేరాలకు తరచూ పాల్పడే వారి పై సస్పెక్ట్, రౌడీ షీట్స్ ఓపెన్ చేయాలని, స్టేషన్ రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, ఇసుక, %్రణా% రైస్, అక్రమ రవాణా పై పూర్తి నిఘా ఉంచి నియంత్రించాలని , విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలని సూచించారు. ప్రతిరోజు పోలీసు అధికారులు సిబ్బంది సమయం దొరికినప్పుడు వ్యాయామం, యోగ, ధ్యానం, వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండి, మంచి క్రమశిక్షణ సమయపాలన పాటించాలని లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో 5%ం% ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయి అడిగి తెలుసుకున్నారు, గత మూడు సంవత్సరాల నుండి నమోదవుతున్న కేసుల గురించి కంపారిటివ్ స్టేట్మెంట్ ను పరిశీలించి, మరియు అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్ మరియు సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని ఎస్పై కి సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ మరియు పరదర్శక ఇంస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షల శాతం పెంచాలని తెలిపారు.

## గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత ఉపాధి శిక్షణ అవగాహన కార్యక్రమం



**గంభరావుపేట నవంబర్ 25 మనవార్త త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ వి.వాణి మేడం గారి ఆధ్వర్యంలో ,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.వి.విజయలక్ష్మి గారి అధ్యక్షతన ప్రతిమ ఫౌండేషన్ వారి ఉచిత శిక్షణతో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ ప్రతిమ ఫౌండేషన్ మరియు టాటా స్ట్రైవ్ సమన్వయంతో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత వృత్తి విద్యా శిక్షణతో పాటు నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ ఉపాధి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్ర ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ .వెంకటలక్ష్మి గారు మాట్లాడుతూ ఇందులో భాగంగా 1.ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, ఫీల్డ్ ఏసి టెక్నీషియన్, సోలార్ పీవీ ఇన్ స్టాలర్ (బాలులకు ),2. టైలరింగ్, హెూమ్ హెల్త్ హెడ్,(బాలికలకు) ఇలాంటి సదవకాశాలను వినియోగించుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.ఆసక్తిగల విద్యార్థులు 7013882822 సంప్రదించగలరని కోరారు.ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా,,ఎం. ప్రభాకర్ , ఐక్యూ ఏసీ, కోఆర్డినేటర్ డాక్టర్.వై. ఆంజనేయులు,టీఎస్ కేసి కన్వీనర్ డాక్టర్. జె. శ్రవణ్ కుమార్, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ పి. ధర్మపూరి, డాక్టర్ ఆదివిష్ణు, డాక్టర్ కె. వి బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్,కృష్ణ ప్రసాద్,మహేష్,శైలజ, రాములు,మహేష్, జగన్నాథం,శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, లక్ష్మీ, లావణ్య,జహంగీర్, నదీముద్దీన్, కవిత తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 2024 లో మగ్గంను ప్రదర్శించిన అమరచింత పద్మశాలి చేనేత కారులు మహంకాళి శ్రీనివాసులు



**మహబూబ్ నగర్. నవంబర్ 25. మన వార్త ప్రతినిధి :**

భారతదేశంలో సంస్కృతి సంప్రదాయాల ప్రదర్శన కార్యక్రమంలో లోకమంత్ భాగ్యనగర్ 2024 దేశంలోని సాంస్కృతిక కలలు చేతి వృత్తి ప్రాముఖ్యత కలిగిన లోకమంత్ కార్యక్రమంలో 12 దేశాల అధినేతలు మరియు దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల కళాకారులు భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ఉద్దేశంగా ఈ లోకమంతా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ లోకమంత్ కార్యక్రమంలోఅమరచింత .వనపర్తి టజిల్లాఊ చేనేత పద్మశాలి సంఘ కుల పెద్దలు శ్రీ దేవరకొండ లచ్చన్న మరియు మహంకాళి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేనేత కార్మికుల మగ్గాన్ని ఈ లోకమంత్ కార్యక్రమంలో ప్రదర్శించడం జరిగింది. ఈ యొక్క చేనేత యొక్క ప్రాముఖ్యతను మరియు ప్రార్ధన్యతను వివిధ ప్రముఖులకు వివరించడం జరిగింది. చేనేత కార్మికుల కలను మరియు కష్టాన్ని వారికి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మంత్రి సుధీర్ మరియు చేనేత కార్మికులు తిరుమల రఘు, జెన్ను నారాయణ సాయికుమార్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోరాణించాలి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి




**మహబూబ్ నగర్. నవంబర్ 25. మన వార్త ప్రతినిధి :**

జడ్చర్ల మినీ స్టేడియానికి 9 కోట్ల నిధులతో సింథటిక్ ట్రాక్ మంజూరు.జడ్చర్ల కేంద్రంలోనీ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న 68%ష్ట్ర% తెలంగాణ స్టేట్ లెవెల్ %ూ.+.ఖీ.ఖ%-19 ఫుట్ బాల్ టోర్నమెంట్ (2024-25 ) కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి .సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్నగర్ జిల్లాలో విద్యార్థులు క్రీడలలో ముందంజలో రాణించాలని త్వరలోనే క్రీడా పాఠశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టబోతున్నారని తెలిపారు.జడ్చర్ల కేంద్రంలోనీ డిగ్రీ కళాశాల మినీ స్టేడియం గ్రౌండ్ కి 9 కోట్ల నిధులతో సింథటిక్ ట్రాక్ మంజూరు చేయించానని అన్నారు. అలాగే అథ్లెటిక్స్ క్రీడలు ఆడుకోవడానికి ఇండోర్ స్టేడియం కూడా మంజూరు చేయిస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో మినీ స్టేడియాన్ని క్రీడాకారులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొనేటి పుష్పలత , మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజు గౌడ్, ఇంచార్జ్ మంజులాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్



**మహబూబ్ నగర్. నవంబర్ 25. మన వార్త ప్రతినిధి :**

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30 న (శనివారం) రైతు దినోత్సవ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కు విచేయుచున్న యెనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం అమిస్తాపూర్ గ్రామమునందు సభా ప్రాంగణం లో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్ మరియు కలెక్టర్ విజయేందిర బోయి,ఈ కార్యక్రమంలో రఘునందన్ రావు, , వ్యవసాయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్రం, శ్రీనివాస్ రాజు , ప్రభుత్వ సలహాదారు , గోపి , కమిషనర్ వ్యవసాయం శాఖ, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఇతర ఉన్నతాధికారులు.

# మాలల సింహగర్జన సభను జయప్రదం చేద్దాం



**–దీపక్ ఆకాశ్ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు..**

**జహీరాబాద్, నవంబర్ 25 (మన వార్తా):** సంగారెడ్డి జిల్లాలోని మాల, మాల ఉప కులాల ప్రజలు పెద్ద ఎత్తున కదిలి వచ్చి మాలల సింహగర్జన సభను జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు దీపక్ ఆకాష్ పిలుపునిచ్చారు. సోమవారం రాయికోడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాల మహానాడు రాయికోడ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జి మోహన్ తో పాటు మిగతా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దీపక్ ఆకాష్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు మాలలను ఓట్లు వేసే యంత్రాలుగానే వాడుకుంటున్నాయని ఆరోపించారు. మాలలు సంఘటితంగా ఉంటూ రాజ్యాంగా ఫలాలు దక్కించుకునేందుకు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, చెన్నూరు శాసన సభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామి హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి ధన్ రాజ్ వడ్డీ, మాజీ సర్పంచ్ రవికుమార్, శ్రీనివాస్, శ్యాం, అనంత్ రాం, రాములు, చరణ్, తదితరులు పాల్గొని మాలల సింహగర్జన గోడ పత్రికను ఆవిష్కరించారు.

# చింతలపల్లి గ్రామంలో సమగ్ర సర్వేలో అందరూ వినియోగించుకోవాలి

**– చింతలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమగ్ర సర్వేను వినియోగించవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు...**

**ఎల్కతుర్తి నవంబర్ 25 ( మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్)**

చింతలపల్లి గ్రామ ప్రజలందరూ సమగ్ర సర్వేకు వినియోగించుకోని వారు అందరూ సహకరించాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి రమేష్ మాట్లాడుతూ సహకరించాల్సిందిగా కోరారు. ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలు మరియు 6 గ్యారంటీలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా తాను సహకరిస్తానని తాను మాట ఇవ్వడం జరిగింది. తాను పార్టీలకతీతంగా గ్రామంలో ప్రజలందరికీ తాను సహకరిస్తానని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు.

# సాంఘిక సంక్షేమ హాస్టల్ లో కల్వకుర్తి ఆర్డీవో ఆకస్మార్థిక తనిఖీ



**నవంబర్ 25. మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్ అకస్మాత్మికంగా తనిఖీ చేసిన కల్వకుర్తి ఆర్డీవో విద్యార్థులకు పెట్టే ఆహార నిల్వలను పరిశీలించారు.హాస్టల్ లలో చాలావరకు ఫుడ్ పాయిజన్ కేసులువస్తున్నాయనివిద్యార్థులు అనారోగ్య పాలు అవడం వంటివి జరుగుతున్నాయని అందుకే సాంఘిక సంక్షేమ హాస్టల్ రావడం జరిగిందని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో పెట్టాలని విద్యార్థులకు నాణ్యమైన వంటకాలు చేయాలని విద్యార్థుల బాత్రూంలు పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులుతాగేవాటర్ఎప్పటికప్పుడు శుభ్రం చేసి పెట్టాలని పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.చలికాలం కావడంతో క్రిమి కీటకాలు వస్తాయని విద్యార్థులు బయటికి వెళ్లకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్.సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గంభీరావుపేట మండల కేంద్రంలోసీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**గంభరావుపేట నవంబర్ 25 (మన వార్త ప్రతినిధి)**

ఈరోజు గంభరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మరియు ఇటీవల మరణించిన గాదం రాములు గారి కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ గారి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హమీద్ గారు మరియు అక్క పెల్లి బాలయ్య, ఎడబోయిన ప్రభాకర్, గంద్యాడపు శంకర్, జంగం రాజు, గౌరీ శంకర్, దేశెట్టి రాజశేఖర్, లక్కం నాంపల్లి, లక్కం బాబు మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది. 60,000 చెక్కు సిరిపురం కవిత,50,000 చెక్కు మేకర్తి బాలవ్వ 25కేజీ ల బియ్యం గాదెం రాములు గారి కుటుంబానికి మండల అధ్యక్షుని ఆదేశాల మేరకు అందజేయడం జరిగింది. ఇట్టి ఆర్థిక సహాయం మరియు బియ్యం అందుకున్న బాధితులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# మున్నూరు కాపు వన సమారాధన కార్యక్రమానికి ఆహ్వానించిన మున్నూరు కాపు సంఘం సుజాతనగర్ మండలం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 25 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మున్నూరుకాపు సంఘం సభ్యులకు తెలియచేయనైనది ఏమనగా.ప్రతీ సంవత్సరం కార్తీకమాసంలో మనం జరుపుకునే వన సమారాధన(వన భోజన)కార్యక్రమం ఈ సవత్సరం వేద పండితుల సలహా మరియు సంఘ పెద్దల నిర్ణయం మేరకు డిసెంబర్ నెల 1 వ తేదీన అనగా ఆదివారం రోజున మన సుజాతనగర్ గ్రామంలో ఉన్న వి.వి. ఆర్ గార్డెన్స్ (మామిడి తోట) నందు నిర్వహించుటకు నిర్ణయించడం జరిగింది కావున మన సంఘ కుటింబీకులు అందరూ ఆ రోజు సహపంక్తి భోజనాల కార్యక్రమంకు హాజరు అయి ఈ కార్యక్రమం విజయవంతం చేయవలిసిందిగా విన్నపముమున్నూరుకాపుసంఘం సుజాతనగర్ మండలం.

# రైతులతో మాట్లాడిన భీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 25 (మన వార్తా ప్రతినిధి)**

ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డిలతో కలిసి మహబూబాబాద్ సమీపాన పొలాలలో రైతులతో సమావేశమయ్యారు.మహబూబాబాద్ బీఆర్ఎస్ మహాధర్నా ముగిసిన తర్వాత తిరుగు పయనమైన కేటీఆర్ తొర్రూరు రోడ్డులో అమనగల్ వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద ఆగారు.వడ్ల కొనుగోళ్లు,బోనస్ గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.పొలాల మధ్యన ఉన్న గట్టుపై కూర్చుని రైతులతో అరగంట పాటు ముచ్చటించారు,వారి కష్టనష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రభుత్వం లో తమకు రైతుబంధు పడడం లేదని, రుణమాఫీ కాలేదని,బతుకమ్మ చీరలు అందలేదని కేటీఆర్ ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర,ఆయన పెద్దన్న వద్దిరాజు కిషన్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తదితరులు కేటీఆర్ వెంట ఉన్నారు.

# కీ.శే.లేతాకుల.రివీన్ కుమార్ ఫోటో ఘనమైన నివాళ్లు అర్పించిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 25 (మన వార్త ప్రతినిధి )**

కొత్తగూడెం నివాసి,రైటర్ బస్తీకి చెందిన,సింగరేణి మాదిగ జే.ఏ.సి.ఉద్యోగుల సంఘం నాయకులు కీ.శే.లేతాకుల.రివీన్ కుమార్, సింగరేణి కాలరీస్,బెల్లంపల్లి,శాంతి గనిలో ఎలక్ట్రీషియన్ గా ఉద్యోగం చేస్తూ,ఆనారోగ్యంతో ఇటీవల మరణించినారు.విషయాన్ని తెలుసుకొన్న మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర నాయకులు మోదుగు.జోగారావు,సిద్దెల.తిరుమలరావు ఈ రోజు దశ,దినకర్మకు హాజరు అయ్యి,రివీన్ కుమార్ ఫొటోకు పూలతో ఘనమైన నివాళ్లు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపినారు.ఈ కార్యక్రమంలో నాయకులు డి.యకాయ్య. పి.వెంకటేశ్వర్లు,ఏసోబు,కుమార్,కన్నయ్య,రవి తదితరులు పాలుగోన్నారు.

# మహిళలపై హింసకు వ్యతిరేకంగా నవంబరు 25న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం



వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో 5 వ వార్డు లో హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయిలీల మాట్లాడుతూ సోమవారం దేశంలో ఏదో ఒక రూపంలో మహిళల మీద హింస, అత్యాచారాలు, హత్యలు, జరుగుతున్నాయని పాలకులు ఎవరు మారినా మహిళలపై జరిగే హింసని అరికట్టలేకపోతున్నారని ఆమె ఆవేదన చెందారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు రక్షణ కల్పించడంలో పాలకులకు చిత్తశుద్ధి లేదని ఆమె విమర్శించారు. మహిళలపై అత్యాచారాలకు హింసకు మూల కారణమైన మద్యం ,డ్రగ్స్ ,మత్తు పానీయాలను ,పబ్బులను, నియంత్రించడంలో పాలకులకు చిత్తశుద్ధి లేదని ఆమె విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చాక మనుధర్మ శాస్త్రాన్ని ఆచరణలోకి తేవాలని మహిళలు వంట ఇంటికే పరిమితం కావాలని భర్తకు సేవ చేయడం పిల్లలను కనడం మాత్రమే భార్య పనిఅని ప్రచారం చేయడం మహిళలపై జరుగుతున్న హింసకు ప్రధాన కారణం అన్నారు. చట్టాలు ఎన్ని చేసినా రాజకీయ నాయకులకు డబ్బున్న వాళ్లకు చుట్టాలుగా మారాయని మహిళలకు రక్షణ కల్పించలేకపోతున్నాయని ఆమె విమర్శించారు మహిళా సాధికారతకు పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని మహిళల ఆరోగ్యానికి విద్యకు కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో 25 శాతం నిధులు కేటాయించాలని ఆమె కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు లిఈ కార్యక్రమంలో ఐద్వా గ్రామ కార్యదర్శి వసంత సినియర్ నాయకురాలు ఆకాశవేని మార్థమ్మ ,స్నేహలత, సాయమ్మ ,చిలకమ్మా మమత ,మానస, రోజా ,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ తీగలు భయం గుప్పెట్లో సుజాతనగర్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 25( మన వార్తా ప్రతినిధి )**

సుజాతనగర్ జడ్పీ పి హెచ్ ఎస్ హై స్కూల్ పాఠశాలలో ప్రమాదకరంగా హై టెన్షన్ విద్యుత్ తీగలు స్కూల్ బిల్డింగ్ మీద నుండి వేయడంతో అనుక్షణం ప్రతి నిమిషం ఏమవుతుందో అని గత కొన్ని సంవత్సరాలుగా భయం గుప్పెట్లో స్కూల్ సిబ్బంది పాఠశాల విద్యార్థులు అనుక్షణం భయంతో కాలం గడుపుతున్న పరిస్థితి పాఠశాల ప్రక్కనే ఉన్నటువంటి సబ్ స్టేషన్ స్థలాన్ని కూడా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామస్తులు సమకూర్చినటువంటి స్థలం నుండే విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణానికి కొంత కేటాయించటం జరిగిందని సమాచారం మంచి జరుగుతుందని భావన తోటి స్థలం ఏర్పరిచారు బాగానే ఉంది కానీ విద్యార్థులు చదువుకునే పాఠశాలలో స్కూల్ బిల్డింగు మీద నుండి ఎక్కువ పవర్ ఉన్నటువంటి కరెంటు తీగలు ఏదో ఒక రోజు ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నందువలన ఈ సమస్యను పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం అలాగే కొన్ని సోషల్ మీడియా పత్రికల ద్వారా కూడా తెలియజేయడం వంటి కార్యక్రమాలు కొందరు నిర్వహించి ఉన్నారు కానీ ఇప్పటికీ కూడా ఈ సమస్య సమస్యగానే మిగిలిందని ఓవైపు విద్యార్థుల తల్లిదండ్రులు మరోవైపు పాఠశాల సిబ్బంది కరెంటు తీగలను చూసినప్పుడల్లా ఏ ప్రమాదం ఎప్పుడు ముంచుకొస్తుందోనని భయపడుతున్న పరిస్థితి ఈ ఈ సమస్యను గుర్తించి సంబంధిత అధికారులు సుజాతనగర్ హై స్కూల్ ప్రాంగణంలో స్కూల్ బిల్డింగ్ పై ఉన్నటువంటి హై టెన్షన్ వైర్లు కరెంటు తీగలను సరి చేస్తారని కోరుతున్నారు.

# చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ప్రశాస్త్యాన్ని రాష్ట వ్యాప్తం చేయాలి



**–భక్తులకు మెరుగైన సౌకర్యాలు, వసతులు కల్పించాలి..**

**–ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలి..**

**–చిల్పూర్ ఆలయ ధర్మ కర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి..**

**హనుమకొండ జిల్లా నవంబర్ 25 (మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):** చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మ కర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. అనంతరం ఆలయ ధర్మ కర్తల కమిటీ చైర్మన్, సభ్యులతో ఆలయ ఈవో, ఎండోమెంట్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు మరియు కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. రామణీయమైన ప్రకృతి ఒడిలో కొలువుదీరిన శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ప్రశాస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తం చేయాలని అన్నారు. నూతన కమిటీ దేవస్థాన అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని గొప్ప ఆలయంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. దేవాలయ అభివృద్ధికి నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆలయ ప్రతిష్టకు భంగం కలగకుండా పవిత్రతను కాపాడాలని, ఆలయ పరిసర ప్రాంతాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఎండోమెంట్ అధికారులు, పూజారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# టీజేఎంయు జిల్లా అధ్యక్షుడి సోదరుడి అకాల మరణం సానుభూతి వ్యక్తం చేసిన టి జె ఎం యు రాష్ట్ర జిల్లా నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 24 ( మన వార్తా ప్రతినిధి)**

తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ సోదరుడు కురిమెళ్ళ నారాయణ 58 సంవత్సరాలు అకాల మరణం గుండె నొప్పితో మృత్యు వెంటాడినది తెలుసుకున్న టీ జే యం యు రాష్ట్ర నాయకులు కొప్పుల రమేష్ మాట్లాడుతూసదరు వ్యక్తి కొత్తగూడెం పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం లో 25 సంవత్సరాల పాటు కీలక బాధ్యతల్ని నిర్వర్తించి తన శాసశక్తుల తన కమ్యూనిటీకి సేవ చేసి నారు జీవితంలో చేసినటువంటి సేవలు గొప్పవని పునర్గార్తించారు అనంతరం సోదరుడైన తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ అధ్యక్షుడు కురుమళ్ళ శంకర్ని కలిసిఓదారుస్తూ ధైర్యంగా ఉండాలని అన్నివేళలా మీకు అండగా మేము ఉంటామని తెలియజేశారు తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ సభ్యులు భద్రాద్రికొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ రాష్ట్ర కమిటీ సభ్యులు కొప్పుల రమేష్ టౌన్ ప్రెసిడెంట్ సతీష్ పాల్వంచ మండల అధ్యక్షుడు సిహెచ్ వెంకటేశ్వర జిల్లా ప్రెసిడెంట్ నరసింహ తదితరులు కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి మద్దతు ధర పొందాలి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 25 ( మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి, మద్దతు ధర పొందాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేనిసాంబశివరావుఅన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని సంగం గ్రామంలో పాల్వంచ సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు తో కలిసి కూనంనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారుల మాయ మాటలు నమ్మి, వారికి ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దాన్నారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యంపై క్వింటాలుకు రూపాయలు 500 బోనస్ ఇస్తున్నదని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కూనంనేని అన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, డి సి ఓ ఖుర్షిద్, ఎమ్మార్వోజి వివేక్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, ఇంచార్జి ఎం డి ఓ నారాయణ, వ్యవసాయ శాఖాధికారి శంబో శంకర్, పి ఆర్ డి ఈ రామకృష్ణ, సొసైటీ డైరెక్టర్లు బుడగం రామ మోహనరావు, కనగాల నారాయణ, చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, పూర్ణచందర్ రావు, కాంగ్రెస్ నాయకులు నూకల రంగారావు, వై వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభం..



**జమ్మికుంట, నవంబర్ 25( మన వార్త):** మెరుగైన వైద్యం కోసం హానుమకొండ, వరంగల్,కరీంనగర్ పట్టణాలకు వెళ్లకుండా జమ్మికుంట పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్ ఎస్బిఐ బ్యాంకు ఎదురుగావున్న గల్లీలో దుర్గ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ని అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆసుపత్రి యాజమాన్యంతొ కలిసి సోమవారం ప్రారంభించారు.వైద్యులు డాక్టర్ జీ.రాజేష్ కుమార్,డాక్టర్ ఎం రవి కుమార్,డాక్టర్ ఎస్ విజేత రెడ్డి,డాక్టర్ టీ దీక్షిత్ కుమార్ లు ఆసుపత్రిలో అందుబాటులో వుంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ పడాల కిరణ్ గౌడ్ తెలిపారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**శాయంపేట మన వార్త (నవంబర్ 25)** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పరకాల ఏసిపి కిషోర్ కుమార్ అన్నారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గ్రామాలలో ఎవరైనా మత్తు పదార్థాలు సేవించినట్లు మీ దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి ఒక్క విద్యార్థి యువత భాగస్వాములై మత్తుపదార్థాలను నిరోధించడానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సత్యనారాయణ ఎంపీడీవో ఫణి చంద్ర,ఎస్ఐ ప్రమోద్ కుమార్,మెడికల్ ఆఫీసర్ సాయి కృష్ణ ఎక్సైజ్ ఎస్ఐ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఏఎన్ఎం లను రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలి



**-ప్రజావాణిలో కలెక్టర్ కు వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నేతల వినతి..**

**జగిత్యాల, నవంబర్ 25 (మనవార్త ప్రతినిధి సాకేత)** గత 20 ఏళ్లుగావైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఏ ఎన్ ఎం లను ఎలాంటి రాత పరీక్షా లేకుండా రెగ్యులర్ చేయాలని, కాంట్రాక్ట్ ఏ ఎన్ ఎం ల జే ఏ సి నాయకురాళ్ళు ప్రభుత్వాన్ని కోరారు.ఈమేరకు సోమవారం జగిత్యాలలో ప్రజావాణిలో ఏ ఎన్ ఎం లు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గాండ్ల మధురిమ మాట్లాడుతూ "గత మా సమస్యలును పరిక్షించడానికి ఏడాది క్రితం ముగ్గురు సభ్యులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ నేటికి సమావేశం కాలేదనివాపోయారు. సర్వీస్ ప్రకారం వెయిటేజ్ కింద 50 మార్కులు ఇవ్వాలని,వయే పరిమితిని ఎత్తివేసి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఎక్స్రేషియా , ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని కోరారు.అంతకుముందు ఏ ఎన్ ఎం లు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.కార్యక్రమంలో సాధుల వసంత, నీరజ, పద్మ, స్వరూప, జ్యోతి, మధులత,, ఉమారని, సుప్రియ,ఉజ్వల, శారదా, మేరీ, ఎలిజబెత్, రాజశ్రీ, సునీత, ఇంద్రాణి, సుమలత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ మెజిస్ట్రేట్ శివాలయంలో ప్రత్యేక పూజలు..



**జమ్మికుంట, నవంబర్ 24( మన వార్త):** జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో హుజూరాబాద్ ఫస్ట్ అడిషనల్ మెజిస్ట్రేట్ పద్మ సాయి శ్రీ ప్రత్యేక పూజలు చేశారు.కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో పట్టణంలోని (బొమ్మల గుడి) శివాలయంలో అడిషనల్ మెజిస్ట్రేట్ ఆలయ అర్చకుల మంత్రోచ్చారణ తో శివునికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ అర్చకులు వేణుగోపాల శర్మ తీర్థప్రసాదాలు అందించారు.

# కార్తీక మాసం ఉసిరిక చెట్టు నీడన భోజనం..



**జమ్మికుంట, నవంబర్ 24( మన వార్త):** కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో శివాలయం భక్తులతో కిటకిటలాడింది.ఉసిరి చెట్టు కింద బోజనాలు చేశారు.దేవదానవ సంగ్రామంలో కొన్ని అమృత బిందువులు పొరపాటున భూమ్మీద పడటంతో పుట్టిందే ఉసిరి.ఇది సకల మానవాళిని రక్షిస్తుంది. వృద్ధాప్యాన్ని దరిచేరనివ్వని ఔషద మొక్కలలో మేటి ఉసిరి.ఉసిరి చెట్టు అనేక ఔషధ గుణాలను కల్గిన వృక్షం మరియు దామోదరునికి (శ్రీహరికి) అత్యంత ప్రీతిపాత్రమైన వృక్షం అని ప్రజల విశ్వాసం. అందుకే కార్తీక మాసం లో ఉసిరి చెట్టు కింద బోజనాలు చేస్తారు. ఈ కార్తీక మాసం చివరి నాల్గవ సోమవారం జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి ఆలయం లో ఉసిరిక చెట్టు నీడ లో భక్తులు భోజనాలు చేశారు.

# కోరుట్ల పట్టణంలోని తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ



**జగిత్యాల , నవంబర్ 25 (మనవార్త ప్రతినిధి సాకేత)** కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్డులో గల ఓ ఇంటిలో ఇంటి యజమాని గత 4 రోజుల క్రితం ఇంటికి తాళాలు వేసి హైదారాబాద్ వెళ్లారు.ఈ రోజు సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఇంటి చుట్టపక్కల వారు చూడగా ఇంటి తలుపులు , గొలుసులు కోసి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం సమాచారాన్ని తీసుకున్న పోలీసులు వెంటనే ఇంటి స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.కోరుట్ల సీఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఎస్సై శ్రీకాంత్ మరియు పోలీస్ బృందం విచారణ జరుపుతున్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..



**-మంత్రి పొన్నం ప్రభాకర్...**

**హుజురాబాద్,నవంబర్25( మన వార్త ప్రతినిధి):** రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి పొన్న ప్రభాకర్ అన్నారు.హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ నూతన పాలక వర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. హుజురాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ లు హాజరై నూతనంగా ఎన్నికైన పాలక వర్గంచే జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్.ప్రమాణస్వీకారం చేయించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో రైతుల గురించి ఆలోచించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని చెప్పారు.కాళేశ్వరం చుక్క నీరు వాడకుండా ఈ రోజు పంటలు పండాయి.కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రకృతి కూడా సహకరిస్తుందని అన్నారు.రైస్ మిల్లర్లతో ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూసింది.20వేల కోట్ల రూపాయలు రైస్ మిల్లర్ల దగ్గర ఉన్నాయి.డిఫాల్టర్లతో సమస్య సృష్టించాలని చూశారు.ప్రభుత్వం మీకిచ్చిన అవకాశాన్ని మిల్లర్లు ఉపయోగించుకోవాలన్నారు.వరి వద్దు అన్నవారు బీ ఆర్ ఎస్ తెలంగాణ రాష్ట్రంలో సన్నవడ్లు పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో మద్దతు ధర కూడా ఇచ్చాము.ఎవరికైనా రాకపోతే చెప్పండి డబుల్ ఇస్తామని తెలిపారు. ఏ ఇ ఓ లతో ఇంటింట తిరిగి రుణమాఫీ సమస్యలు తెలుసుకున్నాం.2 లక్షల రూపాయల రుణమాఫీ చేసే భాధ్యత మాదని హామీ ఇచ్చారు.తెలంగాణ మోడల్ గా నిలవబోతుంది.కొత్త పథకాలు రావడానికి కులగణన సర్వే ఉపయోగపడుతుంది. గల్లా కాళి అయినా కష్టపడి నోరు కట్టుకొని పని చేస్తున్నాం.సుదర్శన్ రెడ్డి విగ్రహానికి ఏర్పాటుకు కృషి చేస్తాం.వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.అనేక పోరాటాలు చేసిన పేదలకు డబుల్ బెడ్ రూం 4096 ఇల్లు ఇచ్చాము.వేములవాడ లో ఉచిత అన్నదాన సత్రాన్ని కూడా ఏర్పాటు చేశాము.రోడ్ల నిరమానికి 35 కోట్ల 25 లక్షల తో డివలప్మెంట్ చేస్తున్నాం.అవాస్తవాలు ప్రచారం మానుకోండన్నారు.ప్రతిపక్షంగా మీ సలహాలు ఇవ్వండి.గ్రామీణ ప్రాంతాలలో పావలా వడ్డీ ఇస్తున్నాం.బ్యాంకులకు చెప్పండి ఇచ్చే భాధ్యత మాది.కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన పదవి వస్తుందని చెప్పారు. ఈరాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ ,నాయకులు, కార్యకర్తలు అభిమానులు, నూతన పాలక వర్గ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ యూత్ ఓల్డ్ సిటీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మహిళలకు జీవన భృతి



**నవంబర్ 25 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన భాగ్యమ్మ గత కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందులతోసతమతమవుతుంది విషయం తెలుసుకున్న భగత్ సింగ్ యూత్ ఓల్డ్ సిటీ హైదరాబాద్ వారు 15 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది అట్టి డబ్బులతో కల్వకుర్తి పట్టణం ఇందిరానగర్ కాలనీ కమాన్ దగ్గర భాగ్యమ్మకు పులబండి ఏర్పాటు చేసి ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ ఆంజనేయులు ప్రారంభం చేయడం జరిగింది కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ సభ్యులు గన్నోజు బాబిదేవ్ విశ్వహిందూ పరిషత్ ప్రఖండ ప్రముఖ్ గిరిధర్ రెడ్డి సీనియర్ గురు స్వాములు బృంగి శ్రీను కార్యవాహ అరవింద్ నాయకులు సదానంద గౌడ్ దుర్గాప్రసాద్ బోడ నరసింహ బృంగి వివేకానంద హరి ప్రసాద్ చారి వేణు కిషోర్ మహేష్ శంకర్ మరియు వివిధ హిందూ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# కొత్తగూడెంలో బీఆర్ఎస్ సమావేశం దీక్ష దివస్ ను విజయవంతం చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 25 (మనవార్త ప్రతినిధి)** దీక్షా దివస్ ను విజయవంతం చేయడంలో భాగంగా కొత్తగూడెంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ లో సోమవారం సాయంత్రం పార్టీ ప్రముఖులు, నాయకులు సమావేశమయ్యారు.తెలంగాణ రాష్ట్ర సాధనకు బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2009 నవంబర్ 29వతేదీన ఆమరణ దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.ఈ చారిత్రాత్మక రోజును గుర్తు చేసుకుంటూ ప్రతిఏటా నవంబర్ 29వతేదీని దీక్షా దివస్ గా పాటిస్తూ బీఆర్ఎస్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది.దీక్షా దివస్ భద్రాద్రి కొత్తగూడెం ఇంఛార్జిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర నియమితులయ్యారు.దీక్షా దివస్ ను విజయవంతం చేయడంలో భాగంగా దాని ఇంఛార్జి ఎంపీ రవిచంద్ర సూచన మేరకు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యతన సన్నాహాక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు,మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ హరిసింగ్ నాయక్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ దిండిగల రాజేందర్,కొత్తగూడెం మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి, కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల, నవంబర్ 25 (మనవార్త ప్రతినిధి సాకేత)** జగిత్యాల రూరల్ మండలం అర్బన్ మండలానికి చెందిన 148 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 37 లక్షల రూపాయల విలువగల చెక్కులను,49 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 49 లక్షల 5 వేల రూపాయల చెక్కులను జగిత్యాల లో పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ "అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని ,100 కోట్ల తో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ను చల్ గల్ లో ఏర్పాటుకు కృషి చేస్తానని" తెలిపారు.ఏకకాలంలో 18 వేల కోట్ల తో రైతు రుణ మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చెందిందని,సాంకేతిక కారణాల తో కొందరి రుణ మాఫీ కాలేదని,తప్పనిసరి గా రుణ మాఫీ పూర్తి చేస్తామని అన్నారు.అందరికీ అన్నీ వేళలా అందుబాటులో ఉంటానని,జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్ దామోదర్ రావు, పాక్స్ చైర్మన్ లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు,మాజీ పాక్స్ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,ఎమ్మార్వో శ్రీనివాస్,మాజీ సర్పంచులు ఫోరం అధ్యక్షులు చెరుకు జాన్, గొడిసెల గంగాధర్,మాజీ సర్పంచులు,ఎంపీటీసీ లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు,మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.